సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబరుకు వాట్సాప్ చేయండి

9705347494

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

దుర్గాలమ్మ ఉత్సవాలకు శ్రీకారం

తగరపువలస: జీవీఎంసీ 2వ వార్డు సంగివలస కాలనీ, సంగివలస, నమ్మివానిపేట, నమ్మివానిపేట కాలనీ, ఇడదాసరిపేట, ఊళ్లపేట, బర్లపేట తదితర 14 గ్రామాల ప్రజలు జూన్ 6న దుర్గాలమ్మ ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు సంగివలస కాలనీ ప్రజలు సోమవారం అమ్మవారికి ఘనంగా దేవర నిర్వహించారు. జూన్ 5న అమ్మవారికి ఉయ్యాల కంబాలు, తొలేళ్లు నిర్వహించి 6న అనుపు ఉత్సవాన్ని నిర్వహిస్తారు.

'రైతు భరోసా' పంపిణీ వాయిదా

పద్మనాభం: మండలంలోని పాండ్రంగిలో ఈ నెల 30న జరగాల్సిన ఐదో విడత రైతు భరోసా మొదటి విడత పంపిణీ జిల్లా స్థాయి కార్యక్రమం జూన్ ఒకటికి వాయిదా పడినట్టు ఏవో ఎంవీఎస్‌చలం తెలిపారు. ఈ విషయాన్ని అందరూ గమనించాలని ఆయన కోరారు.

10న గీతం స్నాతకోత్సవం

కొమ్మాది: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 14వ స్నాతకోత్సవాన్ని జూన్ 10న నిర్వహించనున్నట్టు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ తెలిపారు. గీతం స్నాతకోత్సవానికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం కార్యదర్శి డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. గీతం విశాఖ ప్రాంగణం నుంచి ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, ఫార్మసీ, లా, నర్సింగ్, మేనేజ్‌మెంట్, సైన్స్, సామాజిక శాస్త్రాలను పూర్తి చేసిన విద్యార్థులు గీతం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో స్నాతకోత్సవ పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

14న ఆలయ వార్షికోత్సవం

తగరపువలస: భీమిలి మండలం టి.నగరపాలెం పంచాయతీ గొల్లలపాలెంలోని శ్రీకాశీ విశ్వేశ్వర ఆలయ ప్రథమ వార్షికోత్సవం నిర్వహణకు ఆలయ కమిటీ సోమవారం సమావేశమైంది. జూన్ 14న వార్షికోత్సవం సందర్భంగా ముందు రోజు స్వామి కల్యాణానికి ఉత్స వరాట వేస్తారు. 14న ఉమా, కాశీ విశ్వేశ్వరులకు కల్యాణం, అన్నదానం నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం ఉత్సవమూర్తులను ఊరేగించనున్నారు. 15న పుష్పాంజలి సేవ నిర్వహిస్తారు. కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని సహకరించాలని కోరారు.

13న మొగదారమ్మ పండగ

కొమ్మాది: జీవీఎంసీ 8వ వార్డు గొల్లల ఎండాడ, ముసలయ్యపాలెం ప్రాంతాల గ్రామ దేవత శ్రీ మొగదారమ్మ అమ్మవారి పండగ మహోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. జూన్ 4 నుంచి 13 వరకు 9 రోజులపాటు అమ్మవారి మహోత్సవాలు నిర్వహించనున్నారు. 12న తొలేళ్లు, 13న అమ్మవారి అనుపోత్సవం నిర్వహించనున్నారు. రోజూ అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలతోపాటు సాయంత్రం పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు.

బాలుకు రఘుపతి వెంకయ్య నాయుడు అవార్డు



బాల సుబ్రహ్మణ్యంను సన్మానిస్తున్న నిర్వాహకులు

పద్మనాభం: మండలంలోని మద్ది గ్రామానికి చెందిన రంగస్థల కళాకారుడు, సామవేదం బాల సుబ్రహ్మణ్యం (బాలు)కు రఘుపతి వెంకయ్య నాయుడు అవార్డు లభించింది. న్యూఢిల్లీలోని ఆంధ్రా భవన్‌లో ఆదివారం రాత్రి చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ అండ్ చారిటబుల్ సేవా ట్రస్టు చైర్మన్ డి.చిన్నారావు ఈ అవార్డును బాల సుబ్రహ్మణ్యంకు అందజేశారు. గతంలో నంది, శ్రీ కృష్ణదేవరాయ అవార్డులను బాలు అందుకున్నారు.

పసుపు, కుంకుమ సమర్పణ నేడు

తగరపువలస: భీమిలి మండలం టి.నగరపాలెం పంచాయతీ ఎస్సీ కాలనీలోని పోలమాంబ అమ్మవారికి మంగళవారం పసుపు కుంకుమ సమర్పించనున్నారు. గ్రామస్తులంతా ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

సాక్షి

మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు

భీమిలి

✆ 9666125299, 9912440606

సాక్షి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- అవి కొనసాగాలంటే మళ్లీ జగన్‌నే ముఖ్యమంత్రిని చేసుకోవాలి
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



మహిళకు సంక్షేమ పథకాల కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

పద్మనాభం: రానున్న ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్ మోహన రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తేనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని అనంతవరంలో సోమవారం రాత్రి ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు నోటి మాటలకే పరిమితమవుతాయన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట ఇస్తే నేరవేర్చి తీరుతారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను సీఎం అయిన తర్వాత జగన్ నెరవేర్చారన్నారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా అర్హతను ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. అమ్మఒడి, రైతు భరోసా, ఆసరా తదితర సంక్షేమ పథకాల ద్వారా మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే డబ్బులను జమ చేస్తున్నామన్నారు. చంద్రబాబు హయాంలో పచ్చ చొక్కాల వారికే లబ్ధి చేకూరేదన్నారు. వైఎస్సార్‌పీకీ ఓట్లు వేయని వారికి కూడా పథకాలు అందజేసిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. అనంతరంలో సంక్షేమం, అభివృద్ధి రూపంలో రూ.10 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి స్థాయిలో ఇంటింటికీ కుళాయిలు వేయాలని మహిళలు కోరగా తక్షణమే సమస్య పరిష్కరించాలని అధికారులను ముత్తంశెట్టి ఆదేశించారు. ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జెడ్పీటీసీ సభ్యుడు సుంకర గిరిబాబు, ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు గొర్రిపాటి పెద ఎర్రినాయుడు, గేదెల చంద్రరావు, రొంగలి రవి, జి.వి.కె.కె.వర్మ, చందక శ్రీను, నెలివాడ స్వామినాయుడు, పల్లి గోవింద, పల్లంటి చిన్నారావు, ఈర్ల ఈశ్వరరావు, తోనంగి అప్పలనాయుడు, తాలాడ పద్మనాభం, సీర సూరప్పుడు, కిలపర్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

మండల విద్యా కేంద్రానికి పాఠ్యపుస్తకాలు



మండల విద్యా కేంద్రంలో పాఠ్య పుస్తకాలు

ఆనందపురం : మండలంలో గల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేయడానికి ప్రభుత్వం అందిస్తున్న పాఠ్య పుస్తకాలు, బ్యాగ్‌లు, నోట్ పుస్తకాలు మండల విద్యావనరుల కేంద్రానికి చేరాయి. ఈ మేరకు పాఠశాలల వారీగా వాటిని పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలో మొత్తం 11 ఉన్నత, 7 ప్రాథమికోన్నత, 63 ప్రాథమిక పాఠశాలలు, కేజీబీవీ ఉన్నాయి. వీటిలో 5,622 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకూ పాఠ్య పుస్తకాలు, ఆరు నుంచి పదో తరగతి వరకూ పాఠ్య పుస్తకాలతోపాటు, నోట్ పుస్తకాలు, 3 జతల యూనిఫామ్స్, బ్యాగ్‌లు, బూట్లు సరఫరా చేశారు. పాఠశాలలు పునః ప్రారంభం నాటికి విద్యార్థులకు వాటిని అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ విషయమై ఎంఈవో పద్మావతి మాట్లాడుతూ అన్ని వయస్సుల వారికి సరిపడే విధంగా దుస్తులు, బూట్లు వచ్చాయని వివరించారు. పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

బిట్స్ కళాశాల పరిశీలన

పీఎం పాలెం: జీవీఎంసీ 6వ వార్డులో గల బిట్స్ ఇంజినీరింగ్ కళాశాలను (బాబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్) నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (ఎన్‌ఏఏఎస్) బృందం సోమవారం పరిశీలించింది. కళాశాలలో విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, లేబొరేటరీ, గ్రంథాలయం, హాస్టల్ వసతిపై వివరాలు సేకరించారు. ప్రిన్సిపాల్ గోవిందరాజు కళాశాల నిర్వహణ తీరును వివరించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కె.శ్రీలక్ష్మి, అకడమిక్ డైరెక్టర్ సీవీ గోపీనాథ్ పాల్గొన్నారు.

యోగా శిక్షకుడు ప్రసాదరావుకు సన్మానం

తగరపువలస: భీమిలి మండలం తాటితూరు జెడ్పీ హైస్కూల్ హిందీ ఉపాధ్యాయుడు టి.ఎస్.వి.ప్రసాదరావును అనకాపల్లి జార్జి కమిటీ క్లబ్ సోమవారం సత్కరించింది. భారత స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగా సమితి ద్వారా యోగ విద్యలో వేలాది మందికి ఇస్తున్న శిక్షణకుగాను సత్కరించారు. అలాగే అనకాపల్లిలో జార్జి కమిటీ క్లబ్‌లో ఏడాది కాలంగా తన బృందం ద్వారా ఉచిత శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎక్కడైనా 50 మంది సభ్యులు గ్రూపుగా తయారైతే వారికి యోగాలో ఉచిత శిక్షణ అందిస్తామన్నారు. ఈ సందర్భంగా యోగా పోటీల విజేతలకు బహుమతులు అందించారు.

కరాటేలో అన్నవరం విద్యార్థుల సత్తా



పతకాలు సాధించిన విద్యార్థులు

తగరపువలస: నగరంలోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ఈ నెల 26 నుంచి 28 వరకు జరిగిన ఇండో - నేపాల్ కరాటే ఓపెన్ చాంపియన్‌షిప్ పోటీల్లో భీమిలి మండలం అన్నవరం విద్యార్థులు సత్తా చాటారు.

నగరంలోని విశాఖ వ్యాలీ స్కూల్‌లో చదువుతున్న ఈ విద్యార్థుల్లో 13 ఏళ్ల విభాగంలో కుంచం సుప్రియ, 11 ఏళ్ల విభాగంలో కుంచం కుష్వంత్‌కుమార్, 14 ఏళ్ల విభాగంలో అల్లిపల్లి లక్ష్మీనారాయణ గోల్డ్ మెడల్స్ సాధించారు. 9 ఏళ్ల విభాగంలో శీరం ఉదయ్ ఈశ్వర్, శీరం వినయ్ ఈశ్వర్ బ్రాంజ్ మెడల్స్, 14 ఏళ్ల విభాగంలో అల్లిపల్లి శ్రీమన్నారాయణ సిల్వర్ మెడల్ సాధించారు. విద్యార్థులను కోచ్ నాగిడు శ్రీనివాసరావు, వెటరన్ క్రీడాకారుడు అల్లిపల్లి ఎల్లాజీ అభినందించారు.

నిర్లక్ష్య డ్రైవింగ్‌తో ప్రమాదాలు



ప్రమాదాల దృశ్యాలను తెరపై ప్రదర్శిస్తున్న పోలీసులు

ఆనందపురం : రవాణా శాఖ నిబంధనలను అనుసరిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని ఆనందపురం ట్రాఫిక్ ఎస్‌ఐ రఘురామ్ సూచించారు. నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల జరిగిన ప్రమాద సంఘటనలను ఆనందపురం జంక్షన్, పూల మార్కెట్ వద్ద సంచార వాహనం తెరపై సోమవారం ప్రదర్శించి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ రఘురామ్ మాట్లాడుతూ రోడ్డు నుంచి మరో రోడ్డుకి మళ్లేటప్పుడు, కూడళ్ల వద్ద మలుపులు తీసుకున్నప్పుడు, అలాగే ముందు వెళ్లే వారిని అధిగమించడానికి మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, మైనర్లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులను బాధ్యులను చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆటో, వ్యాన్, లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.

వలంటీర్లకు సత్కారం

తగరపువలస: జీవీఎంసీ ఒకటో వార్డు బొగ్గ రోడ్డు - 1 సచివాలయం పరిధిలో వలంటీర్లను పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు సోమవారం సత్కరించారు. ఇటీవల ప్రభుత్వం నుంచి ఉత్తమ సేవలకు అందించిన సేవారత్నాలలో భాగంగా ఈ సత్కారం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సిమ్మల ప్రసన్న, చింతగుంట శివ పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం



సమస్యలు వింటున్న జెడ్సీ కనక మహాలక్ష్మి

మధురవాడ: స్పందనలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని జీవీఎంసీ జోన్ - 2 కమిషనర్ కనక మహాలక్ష్మి చెప్పారు. మధురవాడ జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

వివిధ ప్రాంతాల్లోని సమస్యలపై 8 అర్జీలు వచ్చాయి. అయితే ఫిర్యాదులు అన్నీ టౌన్ ప్లానింగ్ విభాగానికే చెందినవి కావడం గమనార్హం.

సీఎం జగన్ పాలనతో అన్ని వర్గాల్లో సంతృప్తి

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనతో అన్ని వర్గాల ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. సీఎం జగన్ పాలన నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం సాయంత్రం ఇక్కడి క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ముత్తంశెట్టి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు పాదయాత్రలో నవరత్నాల పేరుతో ప్రజలకు జగన్ పలు హామీలు ఇచ్చారని, అవి అమలు కావని ప్రతిపక్షాలు ఎద్దేవా చేశాయన్నారు. కానీ ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు చేపట్టిన వెంటనే అన్ని హామీలు నెరవేర్చారన్నారు.

కరోనా కష్టకాలంలోనూ సంక్షేమం, అభివృద్ధి కొనసాగించారన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ఇష్టం వచ్చినట్టు విమర్శలు చేస్తున్నాయని, ప్రజలు వాటిని ఏమాత్రం నమ్మే స్థితిలో లేరన్నారు. ఎవరు ఎన్నిరకాలుగా విమర్శించినా మళ్లీ సీఎంగా జగన్‌ను ఎన్నుకోవడానికి ప్రజలంతా నిర్ణయం తీసుకున్నారన్నారు. కార్యకర్తలు, నాయకులు ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధమై, పూర్తి స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. భీమిలి ఎంపీపీ దంతులూరి వాసురాజు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

రాజన్న ఆటోనగర్ పనులు ప్రారంభించాలి



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

మహారాణిపేట : ఆనందపురం మండలం కణమాం గ్రామంలో రాజన్న ఆటోనగర్ పేరుతో నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఆటో పార్ట్స్, స్క్రాప్ కార్మికుల (సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. కాలం చెల్లిన వాహనాల విడిభాగాలు తిరిగి ఉపయోగంలోకి తీసుకురావడం, అమ్మకాలు వృత్తిగా పది వేల మంది కార్మికులు జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఆనందపురం మండలం కణమాం గ్రామంలో 150.77 ఎకరాల భూమిని మంజూరు చేసిందన్నారు. ఈ కాలనీకి రాజన్న ఆటోనగర్ అని పేరు కూడా పెట్టారన్నారు. ఈ నిర్మాణ పనులను ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీఐఐసీ)కి అప్పగించారని, నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కార్యాలయం ఆదేశాలను కూడా అధికారులు అమలు చేయడం లేదని యూనియన్ జాయింట్ కలెక్టర్ కె.గణేష్ వాపోయారు. దీనిపై కలెక్టర్ చొరవ తీసుకుని నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ



శివశక్తినగర్‌లో మజ్జిగ పంపిణీ చేస్తున్న నాయకులు

మధురవాడ: జీవీఎంసీ 5వ వార్డు శివశక్తినగర్ రోడ్డులో కొర్రాయి అప్పారావు సంస్మరణార్థం సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు. శ్రీకనక దుర్గా క్యాటరింగ్ అండ్ సప్లయర్స్ వ్యవస్థాపకులు కొర్రాయి బ్రదర్స్ సహాయ సహకారాలుతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాదచారులు, వాహనదారులకు మజ్జిగ ప్యాకెట్లు పంచి పెట్టారు. కొర్రాయి మంగరాజు, అప్పలస్వామి, సురేష్, మొల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.50 కోట్లతో పరిశోధన కేంద్రాలు

కొమ్మాది: శాస్త్ర పరిశోధనలు బలోపేతం చేయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రూ.50 కోట్లతో పరిశోధన కేంద్రాలను అభివృద్ధి చేస్తుందని వీసీ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం తెలిపారు. గీతం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కేంద్రం ఆధ్వర్యంలో నూతన అధ్యాపకులకు అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధనతోపాటు పరిశోధనల్లో విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలపడానికి ప్రణాళికాయుతంగా కృషి చేస్తున్నామని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నందున బోధనా పద్ధతులు మార్చుకోవాలని సూచించారు.

కొత్తమ్మవారికి తులసి మాలలతో అలంకరణ



తులసి మాలల అలంకరణలో కొత్తమ్మతల్లి

తగరపువలస: జీవీఎంసీ 1, 2 వార్డులకు చెందిన సంతపేట, కొత్తపేట తదితర గ్రామాల ఆరాధ్యదేవత కొత్తమ్మతల్లిని సోమవారం తులసిమాలలతో అలంకరించారు. మంగళవారం అమ్మవారిని ఈ అలంకరణలో భక్తులకు దర్శనాలు కల్పించనున్నారు. రెడ్డి రాయల్ యూత్ ఆధ్వర్యంలో అలంకరణకు దాతలు సరగడ బుజ్జి, జీరు సంతోష్, కె.సోమేశ్వరరావు సహకరించగా భీమిలి మండలం చిప్పాడకు చెందిన సాడి కుమార్, వెంపాడ రామిరెడ్డి అలంకరణ చేశారు.

తాగునీటి కుళాయిలు ప్రారంభం



కుళాయిలు ప్రారంభించిన తర్వాత మహిళలతో ఎంపీపీ రాంబాబు, నాయకులు

పద్మనాభం: కనకల వీధిలో పూర్వం నుంచి ఉన్న తాగునీటి సమస్య కుళాయిల ఏర్పాటుతో పరిష్కారమైందని ఎంపీపీ కంటుబోతు రాంబాబు అన్నారు. మద్ది గ్రామంలోని కనకల వీధిలో పంచాయతీ నిధులు రూ.1.50 లక్షలతో ఏర్పాటు చేసిన కుళాయిలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ కనకల వీధిలో పైప్‌లైను, కుళాయిలు వేసి శాశ్వతంగా మంచి నీటి సౌకర్యం కల్పించినట్టు తెలిపారు. ఈ వీధిలో ప్రత్యేకంగా మినీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ సమస్య పరిష్కరించినట్టు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల యూత్ విభాగం అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, బాందేవుపురం కో - ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు బుగత శ్రీనివాసరావు, డైరెక్టర్లు ప్రకాష్, సన్యాసినాయుడు, వైఎస్సార్ సీపీ నాయకుడు బుగత ఎర్రినాయుడు పాల్గొన్నారు.

శ్రీరామ మందిర పునర్నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న స్థానికులు

భీమునిపట్నం: స్థానిక నర్సింహస్వామి ఆలయ వీధిలోని పురాతన శ్రీరామ మందిరం పునర్నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ ఆలయం జీర్ణావస్థకు చేరుకోవడంతో బండారు భాస్కరరావు, అతని కుమారులు బండారు శ్యాంకుమార్, సుధాకర్, శ్రీధర్ ఆర్థిక సహకారంతో పునర్నిర్మాణానికి సిద్ధమై శంకుస్థాపన చేశారు. హిందూ ధర్మ పరిరక్షణ సమితి కన్వీనర్ మైలిపల్లి షణ్ముఖరావు, పెద్దలు గంటా నూకరాజు, కదిరి ఎల్లాజీ, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కందివలస నరేంద్రకుమార్, బండారు చిట్టి సుధాకర్, దానాలకోటి చందు పాల్గొన్నారు.

వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆందోళన



జోనల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

భీమునిపట్నం: భీమిలి జోన్ పరిధిలో పని చేస్తున్న కార్మికులకు సంబంధించిన ఉద్యోగాలు వారి వారసులకు ఇవ్వాలని సీఐటీయూ జోన్ అధ్యక్షుడు ఆర్.ఎస్.ఎన్.మూర్తి కోరారు. ఇక్కడ పలు విభాగాల్లో పని చేస్తున్న కార్మికులు సోమవారం జోన్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఆందోళనలో పాల్గొన్నారు. కరోనా కష్టకాలంతోపాటు ఇతర ఎన్నో ప్రతికూల పరిస్థితుల్లో ఎంతో కష్టపడి పని చేశారన్నారు. అటువంటి వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. నిబంధనల ప్రకారం అర్హులకు అవకాశాలు కల్పించాలని, లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు రవ్వ నర్సింగరావు, రామకృష్ణ, రమణ, అంజిబాబు, రాజేష్ పాల్గొన్నారు.

సెంటర్ లైటింగ్ పునరుద్ధరణ

సాక్షి ఎఫెక్ట్..



మాస్టర్ ప్లాన్ రోడ్డులో లైట్లు అమర్చుతున్న సిబ్బంది

పీఎం పాలెం: సెంటర్ లైటింగ్ మొరాయించడంతో కారుషెడ్ కూడలి నుంచి పీఎం పాలెం ఆఖరు బస్టాపు వరకూ గల మాస్టర్ ప్లాన్ రోడ్డులో చీకటి పడితే అంధకారం రాజ్యమేలుతోందని ఇటీవల సాక్షి పత్రికలో ప్రచురించిన వార్తకు జీవీఎంసీ అధికారులు స్పందించారు. సుమారు 2 కిలోమీటర్ల పొడవు గల రోడ్డు మధ్యలో ఉన్న సెంటర్ లైటింగ్ స్తంభాలకు అమర్చిన ఎల్‌ఈడీ విద్యుత్ దీపాలను పునరుద్ధరించే పనులు సంబంధిత సిబ్బంది సోమవారం చేపట్టారు. దీంతో పీఎం పాలెం వాసులకు అంధకారం సమస్య పరిష్కారమయింది.





